


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

మంగళవారం ఫిబ్రవరి 13,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుమాఘ మాసం - శుక్ల పక్షంతిథి:చవితి రా8.27 వరకువారం:మంగళవారం (భౌమ్యవాసరే) నక్షత్రం:ఉత్తరాభాద్ర రా6.07 వరకు యోగం:సిద్ధం ఉ7.42 వరకు తదుపరి సాధ్యం తె4.40 వరకుకరణం:వణిజ ఉ9.34 వరకు తదుపరి భద్ర రా8.27 వరకువర్జ్యం:తె5.23నుండిదుర్ముహూర్తము:ఉ 8.49 - 9.35 రా10.58 - 11.49అమృతకాలం:మ1.37 - 3.07రాహుకాలం:మ3.00 - 4.30యమగండ/కేతుకాలం:ఉ9.00 - 10.30

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 140 వైఎస్ఆర్/కడప మంగళవారం,13 ఫిబ్రవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 140 YSR/KADAPA Tuesday, 13 February 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# ఎన్నికలప్పుడే పేదలు గుర్తొస్తారు

## కాంగ్రెస్‌పై మోదీ ధ్వజం
## బీజేపీకి 370 దాటడం ఖాయం
## ఎన్డీయేకు 400 దాటుతాయని
## విపక్ష నేతలే అంటున్నారు
## మధ్యప్రదేశ్ సభలో ప్రధాని

భోపాల్: ఫిబ్రవరి 12 (తరణం బ్యూరో)రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 370కిపైగా స్థానాలు కచ్చితంగా గెలుచుకుంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల్లో అధికార ఎన్డీయేకు 400కు పైగా స్థానాలు లభిస్తాయని సాక్షాత్తూ ప్రతిపక్ష నేతలే చెబుతున్నారని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఝూబువా జిల్లాలో ఆదివారం గిరిజనుల బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించారు. కాంగ్రెస్ గిరిజన వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. ఆ పార్టీకి గ్రామీణులు, రైతులు, పేదలు కేవలం ఎన్నికల సమయంలోనే గుర్తుకొస్తారని ఎద్దేవా చేశారు. కొన్ని రోజుల క్రితం దక్షిణాది రాష్ట్రాల్లో శ్రీరాముడితో సంబంధం ఉన్న ఆలయాలను దర్శించుకున్నానని, స్థానిక ప్రజల నుంచి తనకు అపరిమితమైన ప్రేమ లభించిందని చెప్పారు. కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోవడం ఖాయం వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు గ్రహించాయని, అందుకే దింపుడు కళ్లం ఆశతో కుటిల ప్రయత్నాలకు పాల్పడుతున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు. టూటీ చేయడం, ప్రజలను విభజించడం.. ఇదే కాంగ్రెస్ విధానమని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు జనం సొమ్ము దోచుకోవడం, అధికారం పోయాక భాష, ప్రాంతం, కులం పేరిట విడదీయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిపోయిందన్నారు. అవినీతి, విభజన రాజకీయాలు అనే ఆక్సిజన్‌తో కాంగ్రెస్ బతుకుతోందన్నారు. ప్రజలకు నిజాలు తెలుసని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆటలు సాగనివ్వబోమని తేల్చిచెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని అన్నారు. గిరిజనులు, పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నందుకే ప్రతిపక్షాలు తనను దూషిస్తున్నాయని ఆరోపించారు. ప్రతి బూత్‌లో అదనంగా



370 ఓట్లు గత లోక్‌సభ ఎన్నికల కంటే ఈసారి ప్రతి పోలింగ్ బూత్‌లో బీజేపీకి అదనంగా 370 ఓట్లు వేయాలని ప్రజలను నరేంద్ర మోదీ కోరారు. మొత్తం 543 లోక్‌సభ సీట్లకు గాను తమకు 370కిపైగా సీట్లు కట్టబెట్టాలన్నారు. మధ్యప్రదేశ్‌లో డబులు ఇంజన్ ప్రభుత్వం డబుల్ స్పీడ్‌తో పని చేస్తోందని హర్షం వ్యక్తం చేశారు. రూ.7,550 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఈ సందర్భంగా మోదీ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తోందని ఆక్షేపించారు. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి కాకుండా అడ్డుకొనేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ధ్వజమెత్తారు.విలువలతో కూడిన విద్య కావాలి భారతీయ విలువల ఆధారిత విద్యా వ్యవస్థ తక్షణావసరమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆర్య సమాజ్ వ్యవస్థాపకుడు స్వామి దయానంద సరస్వతి 200వ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని మోర్బీ జిల్లా తాంకారాలో ఆదివారం వేడుకల్లో ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. భారతీయ వ్యవస్థ వేదాల వైపు మళ్లాలంటూ దయానంద సరస్వతి పిలుపునిచ్చారని గుర్తుచేశారు. ఆయన గొప్ప సామాజిక సంస్కర్త అని కొనియాడారు. సమాజం నుంచి బానిసత్వం, మూఢనమ్మకాలను తొలగించేందుకు కృషి చేశారని తెలిపారు. ఆర్య సమాజ్ ఆధ్వర్యంలోని పాఠశాలలు విలువలతో కూడిన విద్యనందిస్తున్నాయని ప్రశంసించారు. 21వ శతాబ్దంలో జాతి నిర్మాణం అనే బాధ్యత చేపట్టాలని ఆర్య సమాజ్‌కు విజ్ఞప్తి చేశారు. దయానంద సరస్వతి జన్మించిన గుజరాత్‌లో తాను కూడా జన్మించడం అదృష్టంగా భావిస్తున్నానని మోదీ అన్నారు.

# ప్రేమ మన డీఎన్ఏలోనే ఉంది

## కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



రాయ్‌గఢ్: ఫిబ్రవరి 12 (తరణం బ్యూరో)మన దేశ డీఎన్ఏలోనే ప్రేమ ఉందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మాత్రం దేశంలో విద్వేషం వ్యాప్తి చేస్తున్నాయని దుయ్యబట్టారు.ఆయన భారత్ జోడో న్యాయ్ యాత్ర రెండు రోజుల విరామం తర్వాత ఆదివారం ఛత్తీస్‌గఢ్‌లో మొదలైంది. రాయ్‌గఢ్ ర్యాలీలో రాహుల్ మాట్లాడారు.''భారత్‌లో భిన్న మతాలు, భిన్న సంప్రదాయాల ప్రజలు పరస్పరం ప్రేమతో శాంతియుతంగా జీవిస్తున్నారు. కానీ బీజేపీ, ఆర్ఎస్ఎస్ విద్వేష రాజకీయాల వల్ల ప్రతి ప్రాంతంలో విద్వేషం, హింస పెరిగిపో తున్నాయి. భాష ఆధారంగా కొందరు, రాష్ట్రాన్ని బట్టి ఇంకొందరు ఇతరులను ద్వేషిస్తామంటున్నారు'' అని ఆవేదన వెలిబుచ్చారు. విద్వేషం, హింసకు తావులేని హిందుస్తాన్‌ను భవిష్యత్ తరానికి అందించడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.

# హుక్కా పార్లర్లపై నిషేధం..

## బిల్లుకు అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం



హైదరాబాద్: ఫిబ్రవరి 12 (తరణం బ్యూరో) తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో హుక్కా పార్లర్లపై నిషేధ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి తరపున మంత్రి శ్రీధర్‌బాబు సభ ముందుకు తీసుకొచ్చారు.ఎలాంటి చర్చ లేకుండా ఏకగ్రీవంగా శాసనసభ దీనికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారుబిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ''సిగరెట్ కంటే హుక్కా పొగ మరింత హానికరం. బొగ్గు ఉపయోగించడం వల్ల కార్బన్ మోనాక్సైడ్ విడుదలవుతుంది. దీన్ని సేవించే వారి వల్ల చుట్టుపక్కల వారికి కూడా ప్రమాదం. హుక్కా పార్లర్లపై నిషేధం అవసరమని సీఎం భావించారు'' అని చెప్పారు.

# మీ తప్పులు ఎత్తిచూపితే చెల్లెలన్న ఇంగితం మరుస్తారా షర్మిల ఫైర్



చిత్తూరు: ఫిబ్రవరి 12 (తరణం బ్యూరో) 'కిందటి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనీ ముఖ్యమంత్రి జగనన్న తప్పారు. ఆ తప్పులు ఎత్తి చూపుతున్నానని, చెల్లెలన్న ఇంగితం లేకుండా మీ నాయకుల చేత నన్ను తిట్టిస్తున్నారుఆడ బిడ్డనైన నన్ను, నా కుటుంబాన్ని, నా వాళ్లను సామాజిక మాధ్యమాల్లో అవమానిస్తున్నారు. మీ ఇంట్లో అక్కాచెల్లెళ్లు, అమ్మలు లేరా.. వైకాపా నాయకులకు ఉచ్చనీచాలు తెలియవు. ఇలాంటి నియంతలు మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతకదు. మీకు (జగన్) చేతనైతే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురండి.. పోలవరం, రాజధాని కట్టండి' అంటూ సీఎం జగన్, మంత్రి రోజాలపై పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా నగరిలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. 'గత ఎన్నికల్లో జగనన్న ఒక్క అవకాశం ఇవ్వండి అని ప్రజల్ని అడిగారు. నేను కూడా అడిగా. ఆయన సీఎం అయితే ప్రత్యేక హోదా వస్తుందని విశ్వసించా. తీరాచూస్తే ఏమైంది.. ఒక్కసారైనా నిజమైన ఉద్యమం చేశారా? ప్రధాని మోదీని ఈమధ్య కలిసినప్పుడు ఒక పేపర్ ముక్క ఇచ్చారు. దాంతో ప్రత్యేక హోదా వస్తుందా' అని షర్మిల ప్రశ్నించారు.మీతో చెప్పించుకునే స్థితిలో లేను'జగనన్న పాలనలో రాష్ట్రంలో అప్పులేని రైతు ఒక్కరు కూడా లేరు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి, చేయలేదు. గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టును ఆరు నెలల్లో పూర్తి చేస్తానని నమ్మించి, దాని ఊసే మరిచారు. నగరి ఎమ్మెల్యే రోజా ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. నోరుందని పారేసుకోవద్దు. గతంలో మిమ్మల్ని 'ఐరన్ లెగ్' అని పిలిచారు. అప్పట్లో మీరు రాజశేఖరరెడ్డిని ఎంతలా దూషించారో ప్రజలకు ఇంకా గుర్తుంది. నగరి నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేస్తే రోజా, ఆమె అన్న, భర్తలకు ప్లాట్లయినా ఇవ్వాలి, లేదంటే కప్పమైనా కట్టాలి. పేదలకు ఇచ్చే ఇళ్లు, ఉద్యోగాల్లోనూ ఆమె కమీషన్లు తీసుకుంటున్నారు. మీతో చెప్పించుకునే స్థితిలో నేను లేను. మరమగ్గాలకు విద్యుత్తు ఛార్జీలు తగ్గించమని కార్మికులు గగ్గోలు పెడుతున్నా మీ చెవికెక్కదా' అంటూ షర్మిల మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాకేష్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, రాణియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ గౌరవం పెంచిన మోదీ:

## అమిత్ షా



మైసూరు: ఫిబ్రవరి 12 (తరణం బ్యూరో)''అయోధ్యలో రామమందిర నిర్మాణంతోపాటు ప్రముఖ పుణ్యక్షేత్రాలను ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి చేశారు. తద్వారా అంతర్జాతీయ వేదికలపై దేశ సాంస్కృతిక గౌరవాన్ని ఇనుమడింపజేశారుదేశాన్ని సురక్షితంగా, సుభిక్షంగా తీర్చిదిద్దడంతోపాటు యోగ, ఆయుర్వేద, భారతీయ భాషల పరిరక్షణకు మోదీ చర్యలు తీసుకుంటున్నారన్నారు'' అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ఆదివారం ఆయన మైసూరు సమీపంలోని సుత్తూరు జాతరలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మైసూరులోని చాముండి హిల్స్‌పై కొలువుదీరిన చాముండేశ్వరీ మాతను దర్శించుకుని పూజలు చేశారు.

# పాక్‌ను రక్షించాల్సిందే'.. సంకీర్ణం ఏర్పాటుపై పీపీపీ, పీఎంఎల్-ఎన్ ప్రకటన

లాహోర్: ఫిబ్రవరి 12 (తరణం బ్యూరో)పాకిస్థాన్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు దిశగా మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని 'పాకిస్థాన్ ముస్లిం లీగ్- నవాజ్ ' పార్టీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది.ఈ మేరకు 'పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ ')తో జరుపుతున్న చర్చల్లో పురోగతి సాధించినట్లు కనిపిస్తోంది. పీపీపీ ఛైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ, అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీతో తమ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ ఆదివారం జరిపిన చర్చల్లో చాలా అంశాలపై సఖ్యత కుదిరినట్లు పీఎంఎల్-ఎన్ ప్రకటించింది. ''రాజకీయ అనిశ్చితి నుంచి దేశాన్ని రక్షించేందుకు ఇరు పార్టీల మధ్య సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది'' అని పేర్కొంది.త్వరలో జరగబోయే సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో పీపీపీ (%ూూా%) నాయకత్వం వారి ప్రతిపాదనలను తమ ముందు ఉంచుతుందని పీఎంఎల్-ఎన్ (%ూమీ-చీ%) విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. యావత్ దేశ పరిస్థితిని సమీక్షించి.. ప్రస్తుతం నెలకొన్న రాజకీయ అనిశ్చితిని తొలగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. అలాగే భవిష్యత్‌లో రాజకీయ సహకారంపైనా వివరంగా చర్చించినట్లు వెల్లడించింది. ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు తమ పక్షానే నిలిచారని



చెప్పుకొచ్చింది. పీఎంఎల్-ఎన్‌తో కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించినట్లు పీపీపీ సైతం ధ్రువీకరించింది.ఆదివారం పాకిస్థాన్ ఎన్నికల సంఘం విడుదల చేసిన తుది ఫలితాల ప్రకారం,పీపీపీ మద్దతు తప్పనిసరి. రెండు పార్టీలు కలిస్తే 129 సీట్లు అవుతాయి. 17 సీట్లు నెగ్గిన ఎంక్యూఎం-పీతోనూ నవాజ్ షరీఫ్ చర్చలు జరుపుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు 133 సీట్లు అవసరం. ఈ మూడు పార్టీలు కలిస్తే అధికారం సొంతమవుతుంది. ఈ పొత్తుకు ఇంకా ఎంక్యూఎం-పీ పచ్చజెండా ఊపలేదు.

13.02_Thur-Tharanam 1-8.qxd 2/12/2024 6:48 PM Page 2



# కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలకు అధిక సంఖ్యలో శాసనసభ సీట్లు కేటాయించాలి.

## రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా.




మదనపల్లె ఫిబ్రవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ లో త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున 25 శాసనసభ సీట్లు మైనార్టీలకు కేటాయించాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విజయ వాడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో జాతీయ ముస్లిం మైనార్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ రఫిక్ అహ్మద్, ఇన్ చార్జ్ విజయరాజు, మైనార్టీ చైర్మెన్ దాదాగాంధీ పాల్గొనడం జరిగిందన్నారు. ఆ సమావేశానికి తాను హాజరై కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరానని చెప్పారు. ఎమ్మెల్యే సీట్లతో పాటు ఏడు రాజ్యసభ సీట్లు కేటాయించాలన్నారు. మైనార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కులమతాలకు అతీతంగా అందరూ సహకరించాలన్నారు. మదనపల్లె నియోజక వర్గంలో ముస్లింలు అత్యధికంగా ఉండడం వల్ల ఎమ్మెల్యే అభ్యర్థి స్థానాన్ని ముస్లింలకే కేటా యించాలని కోరారు. ప్రతి జిల్లాలో ఛైర్మన్ పర్యటించి ముస్లింల స్థితిగతులను తెలుసుకొని పార్టీలో ప్రాధాన్యతనివ్వాలన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి, అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

# 14,వ జూనియర్ నేషనల్,సౌత్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలకు క్రీడకారులు ఆహ్వానం

## ..బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ కార్యదర్శి బాబి వెల్లడి

(అనకాపల్లి.ఫిబ్రవరి12, తరణం ప్రతినిధి)ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు జప్పిఆర్ యూనివర్సిటీ చెన్నై లో 14,వ జూనియర్ నేషనల్ బాడీ బిల్డింగ్ పోటీలు జరుగుతాయని ఇందుకు 21 సంవత్సరం లోపు గల అనకాపల్లి జిల్లాకు చెందిన బాడీ బిల్డర్స్ తమ యొక్క డేటాఫ్ బర్త్ ప్రూఫ్ తో కార్యదర్శి శిలపరశెట్టి బాబీ ని సంప్రదించాలని,అలాగే వచ్చే నెల మార్చి 9 మరియు 10 తేదీలలో కర్ణాటక రాష్ట్రం దావనగిరిలో సౌత్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ జరుతాయని ఇందులో 55 కేజీ కేటగిరి లనుండి 100 కేజీ ల పైబడిన కేటగిరి వరకు ఉంటాయని ప్రతి క్యాటగిరీకి 50 వేల రూపాయలు నగదు బహుమతులు ఉంటాయని, అలాగే ఛాంపియన్ విన్నర్, రన్నర్,బెస్ట్ ఫోజర్లకు ఒక లక్షల 75 వేల నగదు బహుమతులు ఉంటాయని,దీనికి మన ఆంధ్ర తరపు పాల్గొను టీంకు మన అనకాపల్లి జిల్లా నుండి బాడి బిల్డర్లు ఎంపిక ఉంటుందని ఆసక్తి గల బాడి బిల్డర్లు అనకాపల్లి బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ కార్యదర్శి బాబి 8465077799(నేషనల్ బాడీ బిల్డర్)ని సంప్రదించాలని ఒక



ప్రకటన ద్వారా కోరారు,అలాగే ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షులు అమరపల్లి కృష్ణాజి తెలిపారు.

# ఘనంగా ముగిసిన పార్వేట ఉత్సవం



లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 12 తరణం విలేఖరిభక్తులతో కిటకిటలాడిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయంఅమ్మవారి ప్రసాదం కోసం ఎగబడ్డ భక్తులులక్కిరెడ్డిపల్లె శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయంలో నిర్వహించిన పార్వేట ఉత్సవం ఘనంగా ముగిసింది. పార్వేట అమావాస్య మొదలుతో ఆలయ అర్చకత్వం ను ఆదిమూలం వంశీయులు నుండి చెల్లు నారాయణ శియులకు అప్పగించినట్లు ఆలయ ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు పేర్కొన్నారు. పార్వేట ఉత్సవం సందర్భంగా ఆటో చెల్లు వంశీయులు తో పాటు ఆదిమూలం వంశీయులు కూడా గంగమ్మ దేవతకు బోనాలు సమర్పించి భక్తులకు అన్న ప్రసాధాలను అందజేశారు. ఉన్న భక్తులు కూడా అమ్మవారికి బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించుకున్నారు. క్యూలైన్ల ద్వారా అమ్మవారి దర్శనాన్ని భక్తులకు కల్పింపజేసి అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. వేలాది మంది భక్తులు పార్వేట ఉత్సవానికి తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో జాతర సందడి నెలకొంది. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. మార్చి 11, 12 న జరగబోవు గంగమ్మ జాతరకు ఇప్పటి నుండే ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు.ఆలయ ముందు భాగంలో రూ.20 లక్షల పైబడి ఆలయ నిధులతో సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. గంగమ్మ దేవత ఆలయముకు సంబంధించిన రూ.15 ఎకరాల 98 సెంట్లు భూమిని కలెక్టర్, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సహకారంతో అమ్మవారి పేరిట ఆన్లైన్లో నమోదు చేయడానికి రికార్డులు కూడా సిద్ధంగా చేశామని ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, చైర్మన్ నరసింహారెడ్డిలు తెలియజేశారు. పారువేట ఉత్సవం సందర్భంగా అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరిస్తే అమ్మవారి అనుగ్రహంతో పాటు మంచి జరుగుతుందన్న నమ్మకంతో చుట్టుపక్క ప్రాంతాల భక్తులు ప్రజలే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా వేలాదిగా భక్తులు ఆలయముకు తరలివచ్చి అమ్మవారి ప్రసాదం కోసం ఎగబడ్డారు. లక్కిరెడ్డిపల్లె ఎస్సై ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ప్రత్యేక చొరవ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ నలంద విద్యార్థి



సిద్ధవటం ఫిబ్రవరి 12(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) గత రెండు రోజులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బద్వేల్ లో నిర్వహిస్తున్నటువంటి ఇన్స్పైర్ మనక్ పోటీలలో శ్రీ నలంద పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ఆ పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, లక్ష్మణస్వామి, పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్యలు తెలిపారు.మీరు మాట్లాడుతూ 9వ తరగతి కి చెందిన జగన్మోహన్ అను విద్యార్థి అతి తక్కువ ఖర్చుతో మైక్రోస్కోప్ ను ఎలా తయారు చేయవచ్చుఅన్న అంశం పైన ప్రాజెక్ట్ రూపొందించారని, ఈ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైందని వారు తెలిపారు. ఈ మైక్రోస్కోప్ ద్వారా అతి సూక్ష్మమైనటువంటి జీవులను వాటి ఆకారాలను, పత్రం యొక్క అంత నిర్మాణాలను, కణజాల నిర్మాణాన్ని వాటి ఆకారంను గుర్తించొచ్చునని వారు తెలిపారు. ఈ విద్యార్థికి కడప జిల్లా సర్వ శిక్ష అభియాన్ అధికారి అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్ రెడ్డి మరియు జిల్లాధికరుల చేతుల మీదుగా ప్రశంసా పత్రము మరియు షీల్డ్ అందజేశరని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పాటశాల సైన్స్ మరియు గణిత ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణమ్మ, ఈశ్వరమ్మ ,భార్గవి, అరుల్ మేరీ తదితరులు పాల్గొన్నారు. ఈ విద్యార్థిని పాఠశాల అధ్యాపక బృందం మరియు యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారని వారు తెలిపారు.

# బీజేపీ మదనపల్లె పట్టణ అధ్యక్షుడిగా బర్నేపల్లె రవికుమార్.

## శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు , కార్యకర్తలు.

మదనపల్లె ఫిబ్రవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణ అధ్యక్షులు గా బర్నేపల్లె రవికుమార్ నియమితు లయ్యారు. ఈ మేరకు రాజంపేట బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బర్నేపల్లె రవికుమార్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ తన మీద నమ్మకంతో పట్టణ అధ్యక్షుడు గా నియమించడం హర్షణీయమన్నారు. భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. త్వరలో జరుగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో మదనపల్లె నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడతానని స్పష్టం చేశారు. మదనపల్లెకు మంజూరైన కేంద్రీయ విద్యాలయం, మెడికల్ కళాశాలకు కేంద్రం నుంచి నిధులు అధికంగా వచ్చేటట్లు చేసి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. మున్సిపాలిటికి కేంద్ర నిధులు సక్రమంగా వినియోగించడంలో తమ



పాత్ర ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీకి ప్రత్యమ్నాయం బీజేపీ మాత్రమేనని చెప్పారు. అందుకే చాలా మంది బీజేపీ విధానాల పట్ల ఆకర్షితులవుతూ పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. మోదీ, అమిత్ షా నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తోందని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, రాజంపేట బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి, యల్లంపల్లె ప్రశాంత్ ఇతర పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతన పట్టణ అధ్యక్షుడు బర్నేపల్లి రవికుమార్ కి పలువురు భాజపా నాయకులు, కార్యకర్తలు శు భాకాంక్షలు తెలిపారు.

# ప్రభంజనంలా సాగుతున్న జనంలో జనసేన కార్యక్రమం



రాజంపేట ఫిబ్రవరి 12 (తరణం ప్రతినిధి) రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో ప్రభంజనంలా సాగుతున్న జనంలో జనసేన కార్యక్రమం.సోమవారం రాజంపేట మండల పరిధిలోని తాళ్లపాక, హేమాద్రివారిపల్లె, సిద్దులపల్లె లలో జనసేన నాయకులు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాళ్లపాక జనసేన నాయకులు బాలరాజు, కిరణ్ కుమార్ రాజు, దచ్చిరాజు రవి రాజు, గూడూరు రంగ స్వామి రాజు, జవ్వాజి నరేష్ ఆకుల చలపతి, ప్రశాంత్ భారతాల, తిప్పాయపల్లి ప్రశాంత్, మంటి వెంకట సుబ్బయ్య, పాలూరు మహేష్, పైడికొండ్ల సునీల్ గౌడ్, మిరియం నాని, పోలిపోగు శ్రీకాంత్, బోనసి వంశీ, వర్ల కార్తీక్, దొడ్డిపల్లి చంద్రశేఖర్, పుత్తా మోహన్, హరి జనసైనికులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు,

- తస్మాత్ జాగ్రత్త
-లోన్ ఆప్స్ ద్వారా అప్పు... మీ ప్రాణాలకు ముప్పు
-సైబర్ నేరగాళ్లు డబ్బు దోచేస్తే వెంటనే టోల్ నెంబర్ కు ఫోన్ చేయండి
-ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు
-బద్వేల్ అర్బన్ సీఐ యుగంధర్

బద్వేలు ఫిబ్రవరి 12 తరణం ప్రతినిధి సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని బద్వేలు అర్బన్ సీఐ యుగంధర్ తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అవి జిల్లాలో పై స్థాయి అధికారుల ఫోటోలను వాట్సప్ డీపీలుగా మార్చుకొని కిందిస్థాయి ఉద్యోగులను డబ్బులు పంపమని వాట్సప్ మెసేజ్ లు చేయడం జరుగుతుంది. అలాంటి వాటిని ఎవరు నమ్మరాదని పై స్థాయి అధికారులు ఎవరూ డబ్బులు అడగరని తెలిపారు. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో

ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు



మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇన్స్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం ,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని సీఐ యుగంధర్ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.

# రైల్వే రాయితీ కోసం ఆంధ్ర సీనియర్ సిటిజన్స్ నిరసన.

### సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. ముని గోపాల కృష్ణ.



మదనపల్లె ఫిబ్రవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటీజన్స్ కు రైల్వే రాయితీ ని కొనసాగించాలని కోరుతూ ఆంధ్ర సీనియర్ సిటిజన్స్ నిరసన వ్యక్తం చేశారు. మదనపల్లె పట్టణం స్థానిక జిఆర్టీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సందు ఏపీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్. ముని గోపాల కృష్ణ, కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి

ఉస్మాన్ సాహెబ్, ఉపాధ్యక్షులు శకుంతలమ్మ, ఉపాధ్యక్షులు జగన్ మోహన్, ఆర్గనైసర్ కృష్ణ మూర్తి లు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ సీనియర్ సీటిజన్స్ కు రైల్వే కన్సెషన్ ను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రైల్వేమంత్రి తమ న్యాయ మైన డిమాండ్ ను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర సీనియర్ సిటిజన్స్ రైల్వే కన్సెషన్ ను కల్పించాలని నినాదాలతో నిరసన తెలియ జేశామన్నారు. ప్రోపెసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రైల్వే రాయితి తమ హక్కు అని చెప్పారు. ఎయిర్ ఫోర్స్ గ్రూపు కెప్టెన్ డాక్టర్. పరందామా గౌడ్ మాట్లాడుతూ ప్రస్థుతము యువతకు పెద్దలను గౌరవించడం గురించి శిక్షణయివ్వాలని సలహ యిచ్చారు. డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలలో సీనియర్ సిటిజన్స్ కు ప్రాముఖ్యత ఇవ్వాలని చెప్పారు. ఆర్గనైసర్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ అసోసియేషన్ నిధులను సీనియర్ సిటిజెన్స్ సంక్షేమానికి వినియోగించాలన్నారు. ప్రభా కర్ మూర్తి మాట్లాడుతూ 2024 మార్చి 10వ తేదిన దృష్టి కంటి ఆసుపత్రి వారి ద్వారా ఉచిత కంటి పరీక్ష శిబిరము నిర్వహిస్తామని చెప్పారు. సి. ఇనున్యామర్ రాజ్ డాక్టర్. అగర్వాల్ కంటి ఆసుపత్రి ద్వారా ఉచిత ఐ క్యాంపు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో రామ చంద్రయ్య, కృష్ణ కుమార్, ధనలక్ష్మి, వేమయ్య, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, శకుంతలమ్మ, జగన్ మోహన్ తో పాటు సీనియర్ సిటీజన్స్ పాల్గొన్నారు.

# తాళిబొట్టు, బట్టలు వితరణ

### పేదలను ఆదుకోవడమే టిడిపి లక్ష్యం టిడిపి రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అండ్లూరి



సిద్దవటం ఫిబ్రవరి 12 ( తరణం విలేఖరి ): మండలంలోని వంతాటి పల్లె గ్రామానికి చెందిన నిత్య పూజ కాలనీలో ఉన్న నిరుపేద ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎం. రమేష్ , సుజాత కుమార్తెకు ఈనెల ఫిబ్రవరి 18 జరగబోయే వివాహానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని 7000 వేల రూపాయలు ఖరీదు గల, మంగళ సూత్రం, బట్టలు నూతన వధూవరులకు ఆదివారం రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరఫున మా గృహంలో జరగబోయే కళ్యాణానికి మాకు సహకారం అందించిన తెలుగు సినీ పరిశ్రమకు గుదేశం పార్టీ నాయకులు నాగ ముని రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నాగ ముని రెడ్డి మాట్లాడుతూ యువ నాయకుడు నారా లోకేష్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని మా పార్టీ కార్యకర్త సుజాత కుటుంబంలో జరగబోయే కళ్యాణానికి మంగళసూత్రం, బట్టలు పంపిణీ కార్యక్రమం చేశామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జ్యోతి సుబ్బారెడ్డి పాల్గొన్నారు

# సి ఎఫ్ సి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడా





ఒంటిమిట్ట ఫిబ్రవరి 12 తరణం విలేఖరి కడప జిల్లా ఒంటిమిట్ట మండల పరిధిలోని ప్రజలకు అందుబాటులో ముమ్మడి మదన్ మోహనరెడ్డి, మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎం ఎం క్రిప్సీ ఫ్రెండ్స్ చికెన్ అండ్ బర్గర్స్ షాపును రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి తొలుత రిబ్బన్ కట్ చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల పరిధిలోని ప్రజలు బర్గర్స్, పీజాలు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతోనే దీనిని ప్రారంభించారని అన్నారు. బర్గర్స్, పీజాలు మొదలైన వాటికోసం ఇటు కడప, ఆటో రాజంపేటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కడప చెన్నై రహదారిపై గల శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ వేదిక ఎదురుగా ఉన్న ఏకశిలా రెస్టారెంట్లో ఏర్పాటు చేశారన్నారు. షాపు నిర్వాహకులు ముమ్మడి మదన్ రెడ్డి, మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో క్రిప్సీ పీసెస్, లాలీ పాప్స్, పిజాలు, బర్గర్లు అన్ని రకాల పదార్థాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. డోర్ డెలివరీ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామని వారు తెలిపారు. ఒంటిమిట్ట గ్రామస్తులకు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతోనే సి ఎఫ్ సి ని ఏర్పాటు చేశామన్నారు. నాణ్యతలో ఎటువంటి రాజీ పడకుండా, రుచికరమైన పదార్థాలను ప్రజలకు అందిస్తామని ఎవరూ సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వారం రోజులపాటు ఓపెనింగ్ ఆఫర్స్ అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ హౌసింగ్ డైరెక్టర్ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్ రఘురామిరెడ్డి, ఏకశిలా హొటల్ ఓనర్ వెంకటకృష్ణారెడ్డి, విశ్వనాథ్, శివ, పెట్రోల్ బంకు ఓనర్ శివారెడ్డి, మల్లేశ్వర రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి మండల పరిధిలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం.

### ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘాలచే ప్రత్యేక పూజలు.



మదనపల్లె ఫిబ్రవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణంలో వెలసిన ఆర్య వైశ్యుల ఆరాధ్యదైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మదనపల్లె ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం మరియు అనుబంధ సంస్థలచే ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6 గంటలకు శ్రీవాసవి సుప్రభాతం,7 గంటలకు శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి గంగను తేవడం,8 గంటలకు వైశ్య పతాక ఆవిష్కరణ,అమర జీవుల ఆత్మశాంతికి సామూహిక ప్రార్ధనతో పాటు కులదేవత శ్రీవాసవి దేవీకి కళశపూజ,9 గంటలకి అమ్మవారికి పంచామృతాభిషేకము,విశేష అలంకరణ కార్యక్రమము,10 గంటలకు హొమం నందు దంపతులచే గోత్రనామాల వారిగా ఎర్ర గంధపు ఆడ,మగ చెక్క బొమ్మల ఆహుతి,11.30 గంటలకు పూర్ణాహుతి,మధ్యాహ్నం 12.30 గంటలకు మహా మంగళహారతి,తీర్థ ప్రసాదాల వియోగం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, అనుబంధ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఏడాది అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఈ ఏడాది సైతం ఈ కార్యక్రమాన్ని కన్నుల పండుగలా నిర్వహించామన్నారు. భవిష్యత్తులో మరింత బ్రహ్మాండంగా నిర్వహిస్తామని వారు వెల్లడించారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన ఆర్యవైశ్య కుల బాంధవులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ శంఖారావం

### తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి




బద్వేలు ఫిబ్రవరి 12 తరణం ప్రతినిధి రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు, జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాధమే శంఖారావమని బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావం పేరుతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారని ఆయన తెలిపారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారని ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారని తెలిపారు. ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.శంఖారావం ద్వారా బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారని తెలిపారు. ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో, పట్టణాల్లో నారా లోకేశ్ పర్యటించి జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారన్నారు. వైఎస్సార్సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారన్నారు. యువగళం పాదయాత్రను

ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్నా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ తో అడ్డంకులు ఎదురయ్యాయన్నారు. శంఖారావం పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువయ్యేలా చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుందని సూర్యనారాయణ రెడ్డి ఉన్నారు కేవలం 70 రోజుల్లో రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం పడిపోవడం ఖాయమని తెలిపారు తెలుగుదేశం జనసేన పార్టీలు సంయుక్తంగా పాలనలోకి వస్తాయన్న ఆత్మవిశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు. తెలుగుదేశం జనసేన పార్టీలను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలంతా ఇప్పటినుంచి సిద్ధంగా ఉన్నట్లు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు

# రస్తా తన పొలంలో లేదంటూ తహసిల్దార్ కు వినతి



సిద్ధవటం ఫిబ్రవరి 12(పత్రి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం పెద్దపల్లి రెవెన్యూ గ్రామ పొలం సర్వేనెంబర్ 86/1లోని పొలంలో రీసర్వే చేయించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతు కుప్పాల వెంకటసుబ్బయ్య తహసిల్దారు మురాద్వావలికి సోమవారం వినతిపత్రం సమర్పించారు 86/1లో మొత్తం 12.60 ఎకరాలు భూమి ఉండగా ఇందులో 1.74 ఎకరాలు భూమిని తాను గతంలో పట్నం వెంకటరమణ వద్ద కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకున్నామన్నారు. ఇటీవల బొగ్గుడివారిపల్లి గ్రామపంచాయతీ వడ్డివారి పల్లె గ్రామానికి చెందిన కొందరు తమ భూమిలో రస్తా ఉందని దానిని తాను ఆక్రమించుకున్నట్లు ఆరోపిస్తూ తహసిల్దార్ కు ఇటీవల ఫిర్యాదు చేశారన్నారు.వాస్తవంగా రస్తా 86,39,40 సర్వే నంబర్ల పొలాల మధ్యలో రికార్డుల మేరకు ఉందని 86/1లో లేదని వివరించారు.కానీ వారు ఉద్దేశపూర్వకంగా తన పొలంలో ఉన్న స్తంబాలను పగులగొట్టి తనపైనే ఫిర్యాదు చేశారన్నారు.ఈ విషయంలో రీ సర్వే జరిపి తనకు నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తహసిల్దారు మురాద్వావలి మాట్లాడుతూ, వివాదాస్పదంగా మారిన రస్తా విషయమై రీసర్వే జరిపి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

# పద్మ విభూషణ్ చిరంజీవి శుభాకాంక్షలు

### పండ్రా రంజిత్ కుమార్



కడప ఫిబ్రవరి 12(తరణంవిలేకరి)సోమవారం సినీ నటుడుపద్మవిభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ మెగాస్టార్ చిరంజీవిని హైదరాబాద్ చిరంజీవి బ్లడ్ బ్యాంకులో అవార్డు వచ్చిన సందర్భంగా మెగా అభిమానులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంలో చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసిన కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పండ్రా రంజిత్ కుమార్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులును ఆప్యాయంగా పలకరించి పండ్రా రంజిత్ కుమార్ కడప లో చేస్తున్న రక్తదాన శిబిరాలు మరియు పలు సేవా కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకొని అతనిని చిరంజీవి అభినందించడం జరిగింది

13.02_Thur-Tharanam 1-8.qxd 2/12/2024 6:48 PM Page 4



## సిద్ధవటం ఎస్సీ కాలనీలో మహిళలకు చీరలు పంపిణీ



సిద్ధవటం ఫిబ్రవరి 12(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి మండల కేంద్రమైన సిద్ధవటం ఎస్సీ కాలనీలో రాజంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు గంట నరహరి ఆధ్వర్యంలో 150 కుటుంబాల మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేశారు మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బలహీనవర్గాలకు చీరలు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది మీడియా సమావేశంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగ మునిరెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఎస్సీ ఎస్టీ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు గంట నరహరి ఆధ్వర్యంలో ఒక పండుగ వాతావరణంగా మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని రాష్ట్రంలో పరిపాలన సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మళ్లీ వైకాపా ప్రభుత్వం వస్తే ఎస్సీ ఎస్టీ ఎస్సీ కుటుంబాల భూములు కూడా ఉండవని ఇప్పటికే చాలామంది భూములు పోయాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జ్యోతి సుబ్బారెడ్డి, కొండవీటి సింహం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## 120,వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

### 340 మందికిపైగా కంటి పరీక్షలు ..దొరస్వామి వెల్లడి



(అనకాపల్లి,ఫిబ్రవరి12, తరణం ప్రతినిధి)అచ్చుతాపురం బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారాఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 450మంది హాజరు కాగా 340మందికి కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది,ఉచిత కంటి వైద్య శిబిరంలో 242కి ఉచిత అద్దాలను అందించి మిగతా 116మందికి మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా 30మంది కి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిక,పలహారాలు,భోజనం సదుపాయం కల్పించడం జరిగింది,ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్ నర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లా దుతూ, "బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం" బ్రాండ్ క్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం అని దొరస్వామి తెలిపారు.

## సీతారామ లక్ష్మణ స్వాముల విగ్రహ ప్రతిష్ట, కళ్యాణంలో పాల్గొన్న టిడిపి యువనేత మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అన్నమయ్య ఫిబ్రవరి 12( తరణం బ్యూరో) సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి , నియోజకవర్గంలోని చిన్నమండెం మండలం, దిగువగొట్టివీడు గ్రామం, దిన్నిమీదపల్లె గ్రామస్తుల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ ల విగ్రహ ప్రతిష్ట , కళ్యాణోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సీతారాముల కళ్యాణానికి 5116/- రూపాయలు సదింపులు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టిడి పి కార్యకర్త లు తదితరలు పాల్గొన్నారు.

# ఆంధ్ర ఊటీ హార్సిలీ హిల్స్ లో యాత్ర -2 దర్శకుడికి స్థలం కేటాయించడం పై కాంగ్రెస్ పార్టీ నిరసన.

### ఆర్డీఓ కు వినతి.

### మదనపల్లె నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్.



మదనపల్లె ఫిబ్రవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్ర ఊటీ గా గుర్తింపు పొందిన హార్సిలీ హిల్స్ లో యాత్ర -2 దర్శకుడికి స్థలం కేటాయించడం పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ప్రభుత్వ వైఖరి ని నిరసిస్తూ ముఖ్య మంత్రి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమం లో మదనపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజక వర్గంలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్శిలీహిల్స్ నందు రాజకీయ స్వప్రయోజనాల కోసం యాత్ర -2 దర్శకుడి కి 2 ఎకరాల స్థలం కేటాయిస్తే చూస్తూ ఊరుకో బోమని హెచ్చరించారు. పేదవాడి ఊటీగా వేసవి విడిది కేంద్రం గా పేరుగాంచిన హార్సిలీ హిల్స్ లో భూములు ఎవరికి కేటాయించకూడదనే ఆదేశాలు ఉల్లంగిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భూమిని కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. హార్సిలీ హిల్స్ లో గవర్నర్ వేసవి విడిది కేంద్రం వుందన్నారు. అంతే కాకుండా రాష్ట్రం నలువైపుల నుండే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున పర్యాటకులు వేసవి విడిది కోసం ఇక్కడికి రావడం తో పాటు సందర్శకుల తాకిడి అధికంగా ఉంటుందన్నారు. ఇలాంటి పర్యాటక ప్రదేశం లో యాత్ర సినిమా దర్శకుడి కి రెండు ఎకరాల భూమిని కేటాయించడం అర్ధ రహితం అన్నారు. వెంటనే అ జిఓ ను ఉపసంహా రించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతాన్ని మరింత గా అభివృద్ధి చేసి పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి పర్యాటక ప్రదేశం గా తీర్చి దిద్దాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎస్ కె. బాషా, సురేంద్ర రెడ్డి, మహమ్మద్ రఫీ, ముబారక్ ఖాన్, చల్లా నాని, రవీంద్ర, మహబూబ్ పీర్, ఈశ్వరమ్మ, దివ్య, సమీర్, సమివుల్లా, పాలేటి, భాను ప్రకాష్ రెడ్డి, అమీర్ జాన్, బయ్యా రెడ్డి, నాగరాజ, భావజాన్,, అర్షద్ అలీ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు దారా దత్తం చేయటంపై మండిపడ్డ అఖిల పక్ష నాయకులు.

### ప్రజాసంఘాల తో కలసి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట టిడిపి, జనసేన, సీపీఐ నిరసన.



మదనపల్లె ఫిబ్రవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :యాత్ర -2 డైరెక్టర్ కి ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ లో రెండు ఎకరాల భూమి కేటాయించటం తగదని అఖిల పక్షం నాయకులు మండిపడ్డారు. సోమవారం జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి దొమ్మల పాటి రమేష్, జనసేన పార్టీ నాయకులు రాందాస్ చౌదరి, జంగాల శివరాం రాయల్, సీపీఐ నాయకులు కృష్ణప్ప, మురళి, టిడిపి రాష్ట్ర కార్యానిర్వహణ కార్యదర్శి పర్వీన్ తాజ్, యశస్వి రాజ్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్, గుత్తి కొండ త్యాగ రాజు, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె వెంకటేష్, యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి, ప్రభాకర్, డాన్స్ రెడ్డెప్ప, సోమశేఖర్, రఘు, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు కొన భాస్కర్, బహుజన యువసేన నాయకులు శ్రీ చందు, సిపిఐ కార్యదర్శి మనోహర్ రెడ్డి తో పాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ గారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చినప్పటి నుండి తనకి కావాల్సిన వారికి తనను పొగిడి మెప్పించిన వారికి ప్రభుత్వ భూములను కరపత్రాలు పంచినట్టు పంచేస్తున్నారని విమర్శించారు. హార్సిలీ హిల్స్ పై ప్రైవేట్ వ్యక్తులకు భూములు ఇవ్వడం తగదని అలా ఇవ్వటానికి వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ యాత్ర -2 డైరెక్టర్ కి ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ పై రెండు ఎకరాల భూమిని కేటాయించడాన్ని వృతి రేకిస్తూ విపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగిందన్నారు. డైరెక్టర్ కి ఇవ్వాలనుకుంటే ఇడుపుల పాయి లో ఇవ్వండి హార్సిలీ హిల్స్ లో కాదని హితవు పలికారు. సినిమా డైరెక్టర్ పేరుతో హార్సిలీ హిల్స్ భూములపై పాలక వర్గమే కన్నేసిందా అని నిలదీశారు. జగన్ మోహన్ రెడ్డి జీవిత చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం నిర్మించిన యాత్రా -2 సినిమా డైరెక్టర్ కి ఆంధ్రా ఊటీగా పిలవబడే హార్సిలీ హిల్స్ లో రెండు ఎకరాల భూమిని కేటాయించడం దుర్మార్గమన్నారు. ఆయన ఏమైన స్వాతంత్ర్య సమరయోధుడ లేక ఏమి గొప్పతనం చూసి అతనికి ఎపి టూరిజం భూములను కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. డైరెక్టర్ కు రెండు ఏకరాల భూమిని ఇవ్వాలనుకొన్న నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజా సంఘాల తో కలసి ఆర్డీఓ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ లు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గం కమిటీని ప్రకటించిన బత్యాల



రాజంపేట.ఫిబ్రవరి.12 (తరణం ప్రతినిధి)రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం (బత్యాల భవన్)లో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ కమిటీని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు సోమవారం ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎస్సీల వైపు

ఉంటుందని ఎస్సీలకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఎస్సి నాయకులు ప్రతి ఎస్సీ కాలనీలకు తిరగాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేస్తారన్నది వివరించాలన్నారు. ఈ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎస్సీలకు జరిగిన అన్యాయాలపై వివరించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జ్యోతి శివ శంకర్, ఉపాధ్యక్షులుగా పెయ్యాల శివ, మార్రై సురేష్ ,పోత్తపి పెంచలయ్య ,ప్రధాన కార్యదర్శిగా బత్తల రాజబాబు ,అధికార ప్రతినిధులుగా తప్పేపల్లి చంద్రమౌళి, వారణాసి రామచంద్రయ్య ,కార్య నిర్వహణ కార్యదర్శులుగా కడప శ్రీపతి, కట్ట సునీల్ బాబు ,గొప్ప ఎల్లయ్య, గాంధీపల్లి రామ్మోహన్, ముక్కర ఓబయ్య, కార్యదర్శిలు గా జవాజి శ్రీనివాసులు ,నాగలాపు బాలసుబ్బయ్య ,రాసింటి రామాంజనేయులు, అబ్బవరం రఘునాథ, ముక్కర గంగాధర్ ను ప్రకటించారు మండల వారీగా సిద్ధవటం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బాణాల హరి, ఒంటిమిట్ట మండల అధ్యక్షులుగా అవసాని శివశంకర్, రాజంపేట రూరల్ అధ్యక్షులు గా రేవూరి శివరామయ్య ,రాజంపేట టౌన్ అధ్యక్షుడిగా జడ శివ ను ప్రకటించడం జరిగిందన్నారు.

# కోర్టు కేసులు ఉన్న భూమి లో నూతన మునిసిపల్ కార్యాలయం నిర్మాణానికి ఆమోదం తెలపడం పై స్పందన లో పిర్యాదు.

### మాల మహానాడు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ యమల సుదర్శనం.



మదనపల్లి ఫిబ్రవరి 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : కోర్టులో కేసులు ఉన్న భూమి లో నూతన మునిసిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం తెలపడం పై స్పందన లో పిర్యాదు. సోమవారం మునిసిపల్ కార్యాలయం నందు జరిగిన స్పందన కార్యక్రమం లో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనం మునిసిపల్ ఏ ఈ శిరీషా కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి మండలం కొండామర్రి దళితవాడలో నివాసం వుండే రామాపురం వెంకటమ్మ భర్త పట్టా దారు పాసుబుక్ కలిగి వున్నారని, గత మాసంలో మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో నూతన భవన నిర్మాణానికి సంబంధించిన ఎజెండాలో నూతన మున్సిపల్ ఆఫీస్ భవనం నిర్మించాలని కౌన్సిల్ ఆమోదించడం జరిగిందని, తక్షణమే అ ఆమోదాన్ని కౌన్సిల్లో తిరిగి రద్దు పరచాలని డిమాండ్ చేశారు. దళితుల భూములు జోలికి రాకూడదని, వివాద స్థలము నందు మరియు హైకోర్టులో, మదనపల్లి సివిల్ కోర్టులో కేసులు ఉన్న భూమి లో నూతన భవనానికి ఆమోదం తెలపడం చాలా విచార కరమన్నారు. అలాగే మున్సిపాలిటీకి సంబంధించిన భూములు ఉన్నా, నేషనల్ హై ప్రక్కనే డి.కెటి భూమి వున్నా వాటిని కాదని నిరుపేద మాల కులానికి చెందిన వెంకటమ్మ భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నం చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంకటమ్మకు న్యాయం చేయాలని కోరుతూ ఎస్సీ కమీషన్ చైర్మన్ కు విన్నవించడం జరిగిందని, సమయం లో ఈ భూమిల్ని ఇతర అవసరాలకు వాడరాదని సూచించడం జరిగిందన్నారు. ఇప్పటికైన రెవెన్యూ , మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిల్ తమ చర్యలను నిలిపివేయాలని కోరారు. లేని యడల చట్టపరమైన చర్యలకు సంభదిత అధికారులపై, కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

13.02_Thur-Tharanam 1-8.qxd 2/12/2024 6:48 PM Page 5



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హాఫీజ్ పేట డివిజన్ పరిధిలో గల మదీనగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవణంలో సిటిజన్ హాస్పటల్, నల్లగండ్ల వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, రక్తపోటు, షుగర్, పల్స్, దంత పరీక్షలతో పాటు ఈసీజీ, మొదలగు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ షకీనా గ్రేసీ (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ కృష్ణ (డెంటల్) వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల మానవులు అనేక వ్యాధులకు గురవుతున్నారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరు నిత్యవ్యాయామం, మెడిటేషన్, యోగా, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాలఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాల ని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా

ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనలు, సలహాలు పాటించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. మనం తీసుకొనే ఆహారం



సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ శిబిరంలో 95 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మదీనగూడ గ్రామ నాయకులు కుమార్ యాదవ్, బీరప్ప, శ్రీను, రమేష్, కిషోర్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వానణి సాంబశివరావు, జనార్ధన్, అమ్మయ్య చౌదరి, ఉమా మహేశ్వర రావు, హాస్పిటల్ ప్రతినిధి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ వాస్తవ్యులు జి.శ్రీనివాస్ రెడ్డి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించగా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేయించి (సిఎంఆర్ఎఫ్-ఎల్ ఓసి) ద్వారా మంజూరైన లక్ష ఇరవై ఐదు వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ నగర్ కాలనీలో సమస్యల గురించి పర్యటించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్

,శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదరనగర్ డివిజన్ పరిధిలో గల గౌతమి నగర్ కాలనీలో స్థానికంగా నెలకొన్న సమస్యలు స్థానిక కాలనీ వాసులు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానికంగా ఆనుకోని 80 అడుగుల లోతు సెల్లార్ తీయడంవలన రోడ్, డ్రైనేజ్ వ్యవస్థ క్రుంగిపోవడం వల్ల కాలనీ వాసుల బ్రతుకు దినదిన గండంగా మారిందని, ప్రక్కన వున్న నివాస సముదాయాలు కూడా క్రుంగతయేమోనన్న భయాందోళనలతో కాలని వాసులు జీవిస్తున్నారని, తెలుసుకున్న జగదీశ్వర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని కన్‌స్ట్రక్షన్ కంపనీ వారు కనీస రక్షణ భాద్యతలు తీసుకొని స్థానిక ప్రజలకు ఎదురయ్యే ఇబంధులు తొలగించాలని కోరారు. యుద్ధప్రాతిపదికన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమస్యను పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమీషనర్, జోనల్ కమీషనర్ ఇతర అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కూన సత్యం గౌడ్, కొడాలి రవి, కావూరి ప్రసాద్, శ్రీకాంత్, సాద మహేష్, రాజిరెడ్డి, మురళి, మోహన్ రెడ్డి, పరుచూరి వెంకటేశ్వర రావు, కొఠారి వెంకటేష్,



మనేపల్లి సాంబశివరావు, రవి, శ్యామ్, వేమూరి సాంబశివరావు, కాలని వాసులు కుమారస్వామి, కృష్ణకాంత్, పరుచూరి గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

# బఫర్ జోన్ లో అనుమతులు ఎలా, అధికారులకే తెలియాలి

## పట్టించుకోని..ప్రజా ప్రతినిధులు



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న పత్రికల ద్వారా తెలియ జేయడం ఏమనగా హాఫీజ్ పెట డివిజన్ పరిధిలోని బచ్చుకుంటలో వాకింగ్ ట్రాక్ ఆనుకొని బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణం జరుగుతున్నవి అని ప్రజావాణి లో పిర్యాదు చేయడం జరిగింది అని, ఇరిగేషన్ శాఖ ఏఈ పావని, డీఈ నలిని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు వాట్సప్ ద్వారా హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని బచ్చుకుంటలో అక్రమ నిర్మాణం జరుగుతున్నది అని ఫిర్యాదు చేయడం జరిగింది. ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు అక్రమ కట్టడానికి జిహెచ్ఎంసి అధికారులు అనుమతులు ఇచ్చారు. చెరువుల ఆక్రమణలను అడ్డుకోవాల్సిందిగా బీఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా మిద్దెల మల్లారెడ్డి అన్ని శాఖల అధికారులను కోరారు. రెవెన్యూ అధికారి ఆర్ఐ శ్రీనివాస్ నేను ఎలాంటి చర్య తీసుకోలేను, ఇరిగేషన్ శాఖ మాత్రమే అడ్డుకుంటారు అని తెలియజేశారు. ఇరిగేషన్ శాఖ వారు మా వద్ద సిబ్బంది లేరని కాలయాపన చేస్తున్నారు. అన్ని శాఖల అధికారులలో సమన్వయం లేకపోవడం వలన అక్రమ నిర్మాణదారులకు వరంగా మారింది, ఈ అక్రమాల గురించి పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, నిరంతరం ప్రజల కోసం పోరాడే మీ మిద్దెల మల్లారెడ్డి.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా బాబురావు దరఖాస్తు

ఖానాపూర్ ఫిబ్రవరి 12(తరణం బ్యూరో) అదిలాబాద్ పార్లమెంటు స్థానం కాంగ్రెస్ అభ్యర్థిగా డిప్యూటీ తాసిల్దార్ మెస్రాం బాబురావు తన బయోడేటాను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ సీతక్కకు ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జపటేల్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్నారు అదిలాబాద్ పార్లమెంట్ స్థానం ఎస్టి రిజర్వుడు కాగా ఇప్పటికే రాష్ట్రంలో అత్యధికంగా ఈ స్థానం నుంచి పోటీకిదరఖాస్తు చేసుకున్నారు అయితే లంబాడ ,గోండు సామాజిక వర్గానికి చెందిన పలువురు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవడం జరిగింది ఇందులో భాగంగా సోమవారం ఇంద్రవెల్లి మండలం కిస్లాపూర్ నాగపూర్ దేవాలయ జాతర సందర్భంగా మంత్రి పాల్గొనడానికి విచ్చేశారు ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమరం భీం కాంప్లెక్స్ లో మంత్రి సీతక్కకు స్థానిక శాసనసభ్యులు ద్వారా ప్రొఫైల్ ను అందజేశారు పిడిఎస్ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ఉద్యమ నాయకుడిగా పలు ప్రభుత్వాలు జరిగే ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాట నాయకులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బాబురావు ఖానాపూర్ మేజర్ పంచాయతీ వార్డు సభ్యుడుగా ఎస్టీ రిజర్వు స్థానంలో 1996లో గెలుపొందారు ఆ దశలో పలు ఉద్యమ కార్యక్రమాలు చేసినప్పటికీ రాజకీయ అరంగేట్రం జరిగింది తదుపరి జరిగిన క్రమంలో 1998లో వివో గా రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా నియమితులై ఇప్పటివరకు అనేక



ఉద్యమాలకు ఉద్యోగ సంఘాలకు ఉ ద్యోగ సంఘాలకు నేపథ్యం వహించిన బాబురావు పదోన్నతుల దృశ్య ప్రస్తుతం నిర్మల్ జిల్లా బైంసా తాసిల్ కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వో గా విధులు కొనసాగిస్తున్నారు అయితే మొదటి నుంచి ప్రజా సమస్యల పట్ల ఉ ద్యమ బాటలో ఉన్న బాబురావు రిజర్వుడు అదిలాబాద్ పార్లమెంటు స్థానానికి గోండుసామాజిక వర్గానికి అభ్యర్థిగా గాంధీభవన్లో దరఖాస్తు చేసుకొని గురువారం జిల్లా ఇన్చార్జ్ మంత్రికి తన అభ్యర్థి పరిశీలించవలసిందిగా కలిసారు రానున్న రోజుల్లో అదిలాబాద్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పలువురు పోటీపడుతున్నప్పటికీ బాబురావు కూడా ఒక అభ్యర్థిగా ఆశావాహులను నిలిచారు

# నియామకాలకు ముందే సొసైటీ ఉద్యోగుల పదోన్నతులు,బదిలీలు జరగాలి




నిర్మల్ ఫిబ్రవరి 12(తరణం బ్యూరో)గురుకుల పాఠశాలలో కొత్త నియామకాలకు ముందే ఆయా సొసైటీలో పదోన్నతులు బదిలీలు కావాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు ఈ మేరకు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి వెంటనే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో యం డిరఫీక్ ఎన్ హేమలత వాహిదా సుల్తానా వెంకటస్వామి కె రామకృష్ణ ఉపాధ్యాయులతో పాటు పలువురు పాల్గొన్నారు

# హాషిస్ ఆయిల్ ముఠాను పట్టుకున్న చందానగర్ పోలీసులు



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం వ్యసనాలకు అలవాటైన యువకులు డబ్బుల కోసం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ అడ్డంగా దొరికిన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది ఎస్సై శ్రీధర్ చెప్పిన వివరాలు ప్రకారం లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద 05. గంటలకు వాహన తనిఖీలు చేస్తుండగా ఎస్ఐ ఎన్.శ్రీధర్ సిబ్బందితో పాటు నిందితులు ఏ-1, ఏ-2 బ్యాగులతో సహా ఆటో దిగి పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పట్టుకుని వారి వద్ద రెండు సంచులను కనుగొన్నారు. బ్యాగులను తనిఖీ చేయగా హాషీష్ ఆయిల్ దొరికింది. విచారణలో, వారు నేరాన్ని అంగీకరించారు, ఏ-1, ఏ-2 స్వాధీనం నుండి 760 గ్రాముల హాషీష్ ఆయిల్, రెండు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు, ఏ3 రాజారావు, విశాఖపట్నం (పరారీ) నిందితులు ఏ-1, ఏ-2. తర్వాత ఏ-1, ఏ-2ని ఫిబ్రవరి 12, 2024న జ్యుడీషియల్ కస్టడీకి పంపించి కేస్ నమోదు చేసి విచారణ చేస్తున్న చందానగర్ పోలీసులు.నిందితుడి వివరాలుఏ1 నర్మాడ్ ప్రవీణ్ కుమార్, తండ్రి అప్పలస్వామి, వయస్సు 32 సంవత్సరాలు, నూనె సరఫరా చేస్తాడు, ప్లాట్ నెం.04, రాజీవ్ గాంధీ నగర్, అల్లాపూర్, బోరబండ, హైదరాబాద్, సొంత గ్రామం తుర్కాపేట్, హీరా మండలం, శ్రీకాకుళం, ఆంధ్ర ప్రదేశ్, ఫోన్ 9390861726. ఏ2) వద్దాడి సాయి కుమార్ తండ్రి అప్పారావు, వయసు 28 సంవత్సరాలు, విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద బిర్యానీ విక్రేత, ఇంటి నెంబర్ 33-5-25/75, అల్లిపురం కాలనీ, వినాయక దేవాలయం దగ్గర, విశాఖపట్నం, ఫోన్ 8886530563.

# ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన ఎంపీపీ అలెగ్జాండర్

ఖానాపూర్ (కడెం)ఫిబ్రవరి 12(తరణం బ్యూరో) ఖానాపూర్ నియోజకవర్గం లోనికడెం మండలం లక్ష్మీ సాగర్ గ్రామంలో సోమవారం 2 లక్షల 90 వేల రూపాయలతో కడెం ఎంపీపీ అలెగ్జాండర్ స్థానిక ఎంపీటీసీ నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు ప్రహరీ గోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ఎన్ మల్లేష్ పాల్గొన్నారు స్థానిక మాజీ సర్పంచ్ బేబీ రాజు నాయక్ అంబేద్కర్ సంఘం నాయకులు మోతె రాజన్న పోచన్న స్థానిక పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# గ్రామాల అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ ఫిబ్రవరి 12(తరణం బ్యూరో)తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండలంలోని బిర్సాయిపేట్, కొత్తగూడా, నర్సాపూర్(బి) గ్రామాలలో సిసి రోడ్డు, మురికి కాలువలు, పనులకు భూమి పూజలు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని,త్వరలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువతను మోసం ఘనత వైసీపీదే

### 2024లో టీడీపీదే అధికారం ప్రజలకి సుపరిపాలన అందిస్తాం..
### - మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు ఫిబ్రవరి 12(తరణం బ్యూరో )7వ డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విజన్ లెస్ నాయకుడని..అసలు రాష్ట్రాన్ని ఎలా డెవలప్‌మెంట్ చేయాలో తెలియని వ్యక్తి అని...మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ విమర్శించారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ పర్యటనలో భాగంగా... ఆయన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి... నెల్లూరు నగరం 7వ డివిజన్ జలకన్య బొమ్మ, నవాబుపేట పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా నారాయణకి స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ ప్రతీ ఇంటికెళ్లి...వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం - జనసేన పార్టీలకు అండగా నిలవాలని అభ్యర్థించారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే నెల్లూరులో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని ఆయన ప్రజలకి హామీ ఇచ్చారు.అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఎక్కడికెళ్లినా మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. ఈ డివిజన్‌లో బీటెక్, ఎంటెక్ లు చదివిన యువత అధిక శాతం

ఉన్నారన్నారు. తమకు ఉద్యోగ అవకాశాలు లేవని తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అందుకు ప్రధాన కారణంగా రాష్ట్రంలో డెవలప్ మెంట్ లేకపోవడమేనన్నారు. యువతకు ఉద్యోగాలు రావాలంటే...ఒకటే మార్గమని...ఆ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్రంలో పరిశ్రమలు రావాలని, అదే విధంగా వ్యాపారస్తులు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకునే వీలు కల్పించాలన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఇండస్ట్రీస్ జీరో అయిపోయిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి విజన్ లెస్ నాయకుడని...ఆయనకి డెవలప్‌మెంట్, ప్రజల సంక్షేమం, సుపరిపాలన ఎలా చేయాలో తెలియక వదిలేశాడని ఆరోపించారు. అందువల్లే యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని విమర్శించారు. ఖచ్చితంగా 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టబోతుందని...చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే...యువతకు అండగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# సమస్యలు పరిష్కరించాలి

### ప్రజావాణి లో 45 దరఖాస్తులు



నిర్మల్ ఫిబ్రవరి 12(తరణం బ్యూరో)ప్రతిసోమవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో45దరకాస్తులు స్వీకరించారు జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి అర్జిదారుల అర్జీలను స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు అధికారులు త్వరితగతిన అర్జిదారుని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పెండింగ్ లేకుండా చూడాలని, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం లో రోజువారి టైమ్ టేబుల్ ప్రకారం నిర్వహించాలని, వేసవిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా నిర్వహించాలని అన్నారు. సరఫరాలో ఏమైనా సమస్యలు తలెత్తితే ఎప్పటికప్పుడు పరిష్కరించుకొని నీటి సరఫరాను చేయాలన్నారు.ప్రజావాణి లో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# 13న టమటంవారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండ



రాయచోటి ఫిబ్రవరి 12 తరణం ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండోవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా13-02-2024 తేదీ మంగళవారం ఉదయం గం9-00-ల నుండి సాయంత్రం గం 5-00 ల వరకు మాధవరం-2 (టమటంవారిపల్లె )వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్, గ్రామ సచివాలయం భవనాల యందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు యండపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, మాధవరం పంచాయతీ కార్యదర్శి పి.వి.రమణ, మాధవరం-2 వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ సిహెచ్ఒ షేక్ షహనాజ్, ఏయన్ యంలు బి.శ్రీవిద్య, యస్.గీతాంజలీలు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో యండపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శారదా, డాక్టర్ బి.జ్యోతి, మరియు మరో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు,కంటి వైద్య నిపుణులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ శిబిరంలో 7 రకాల ఉచిత పరీక్షలు, అవసరమైన 105 రకాల మందులు,మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తారని, కంటి అద్దాలు పంపిణీ చేస్తారని, ప్రజలందరూ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.వైద్య ఆరోగ్య సిబ్బంది, మరియు గ్రామ వాలింటైర్లు ఇంటింటికీ వెళ్లి వైద్యం అవసరమైన ప్రతి ఒక్కరూ, అలాగే కొత్తగా కూడా వైద్య పరీక్షలు చేయించుకోవలసిన వారు కూడా వైద్య శిబిరానికి తీసుకొని రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం రాయచోటి మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పాల్గొంటారని వారు తెలిపారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్





కడప ఫిబ్రవరి 12 (తరణం క్రైమ్ రిపోర్టర్)ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్టు..రూ. 15 లక్షల విలువైన 20టి.వి.ఎస్ ఎక్సెల్ వాహనాలు, ఒక యాక్టీవా స్కూటర్ స్వాధీనంమీడియాకు వివరాలు తెలిపిన జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ అన్న క్యాంటీన్, దాబాల వద్ద పార్క్ చేసిన వాహనాలే లక్ష్యంగా మాస్టర్ కీ, పాత తాళాలను ఉపయోగించి టి.వి.ఎస్ ఎక్సెల్ వాహనాలు లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దువ్వూరుకు చెందిన అంకయ్య (48) ను అరెస్ట్ చేసిన పోలీసులు...గత నెల ప్రొద్దుటూరు త్రీ టౌన్ పరిధిలో తన వాహనాన్ని దొంగిలించారని బాధితుడు గొర్ల ఈశ్వరయ్య ఫిర్యాదు... సి .ఆర్. నెంబర్ 46/2024 గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సి.ఐ వెంకట రమణ.. వాహన యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలి..కేవలం రూ.200 కు లభ్యమయ్యే వీల్ లాక్ ను ఉపయోగించాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ సూచనప్రొద్దుటూరు డి.ఎస్.పి మురళీధర్ ఆధ్వర్యంలో నిందితులను అరెస్టు చేసి భారీగా వాహనాలను రికవరీ చేయడంలో కృషి చేసిన ప్రొద్దుటూరు త్రీ టౌన్ సి.ఐ వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు తిరుమలయ్య, దస్తగిరి, లక్ష్మీకాంత్ రెడ్డి, ధనుంజయ లను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు.

# పోలీస్ అధికారులకు సోషల్ మీడియ-సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ పై అవగాహన సదస్సు




రాజంపేట.ఫిబ్రవరి .12 (తరణం ప్రతినిధి)రాజంపేట బోయినపల్లి లోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అన్నమయ్య జిల్లాలోని పోలీస్ అధికారులకు మినిస్టరీ ఆఫ్ హోమ్ అఫైర్స్, న్యూ డిల్లీ వారి ఆధ్వర్యంలో సోషల్ మీడియ-సైబర్ క్రైమ్ మరియు సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ శంకర్ పురానిక్ , డైరెక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ, ఎంజీఐ, యుఎస్ఏ వారు మాట్లాడుతూ పోలీస్ లు సైబర్ నేరాలను ఎలా అరికట్టవచ్చో అన్న విషయంపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలను అరికట్టడానికి ఉపయోగపడే పలు అప్లికేషన్స్ మరియు సైబర్ నేరాలను ఏ విధంగా కనుగొనవచ్చో క్లుప్తంగా విశదీకరించారు. తరచూ జరిగే సైబర్ నేరాలను ఎలా పసిగట్టవచ్చో, వాటిని ప్రారంభ దశలో ఎలా అరికట్టాలో తెలియజేశారు . పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని దీంతో చాలామంది మృత్యువాత పడడమే కాకుండా వేదన పడుతున్నారని తెలిపారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ తాము ప్రతి జిల్లాలోని పోలీసులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి సైబర్ నేరాల నివారణ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఏటీఎం, వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియా ఎక్కువగా ఉండటం వల్ల సైబర్ నేరగాళ్లు గ్రామీణ ప్రజలపై దృష్టి సారించి వారిని తీవ్రంగా నష్టపరుస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని అందరూ డౌన్లోడ్ చేసి వెంటనే షేర్ చేస్తున్నారని , అలా ఎప్పుడూ చేయకూడదని చెప్పారు. మొదటిగా అవి ఎక్కడి నుంచి వచ్చాయి ఎవరు పంపించారు ,మనం డౌన్లోడ్ చేయవచ్చా చేయకూడదా అనే అంశాలపై దృష్టి సారించి అవగాహన తెచ్చుకుని, అవసరమైతేనే డౌన్లోడ్ చేయాలని లేకుంటే చూసి వదిలేయాలని చెప్పారు. అదేవిధంగా కొందరు ఫేక్ ఈమెయిల్ ఐడీలతో చాలామందిని మోసం చేస్తున్నారని తెలిపారు.ఫోన్లతో పాటు సిసి కెమెరాలు కూడా ఎక్కువగా హ్యాకింగ్ అవుతున్నాయని చెప్పారు. ఆర్థిక నేరాలు కూడా రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సైబర్ నేరాలను తగ్గించేందుకు ప్రతి పోలీస్ అధికారి తన వంతు కృషి చేయాలని తెలిపారు. పోలీసులు సైబర్ నేరాలపై మంచి స్కిల్స్ నేర్చుకోవాలని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క పోలీసు అధికారి తో పాటు సిబ్బంది కూడా సైబర్ నేరాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అప్పుడే మనం క్రైమ్ రేటును తగ్గించవచ్చునని తెలిపారు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల అధినేత చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలపై తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎప్పటికప్పుడు ప్రత్యేక సెమినార్లు నిర్వహించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కళాశాలలోని విద్యార్థులకు ఐఐటి బాంబేకి చెందిన డాక్టర్ వివేకానంద్ సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, రాజంపేట డిఎస్పి చైతన్య , కళాశాల వైస్ ప్రెసిడెంట్ చొప్ప ఎల్లారెడ్డి, కళాశాల డీన్ సుబ్బారావు, ఈసీఈ హెచ్ఓడీ డాక్టర్ సిహెచ్ నాగరాజు, కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ కాశిగారి ప్రసాద్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీన్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పోలీస్ అధికారులకు సత్కారం.సైబర్ క్రైమ్ వర్క్ షాప్ కు అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు విచ్చేసిన జిల్లా పోలీస్ అధికారి కృష్ణారావును అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల అధినేత చొప్పా గంగిరెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం డిఎస్పి చైతన్యను , వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన

ఉదయ్ శంకర్ పురానిని, వివేకానంద ను సత్కరించారు. అనంతరం ఎస్పీ చేతుల మీదుగా కళాశాల అధినేత డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, చొప్పా ఎల్లారెడ్డి లను ఘనంగా సత్కరించారు.

# పోలీస్ అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్



కడప ఫిబ్రవరి 12 (తరణం ప్రతినిధి ) కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి శ్రీదేవి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి-ఎస్.బాబా ఫక్రుద్దీన్ 2024 మార్చి 9వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ముందస్తు నేషనల్ లోక్ అదాలత్ మీటింగ్ న్యాయ సేవా సదన్, కడప నందు పోలీస్ అధికారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కువ కేసులో రాజీ అయ్యేవిధంగా కృషి చేయాలని కోరారు. పోలీస్ అధికారులతో మరియు కోర్టు కానిస్టేబుల్ లతో పోలీస్ స్టేషన్లు వారీగా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరింత సమాచారం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్: 08562 258622, 244622 ఈమెయిల్ అడ్రస్: ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు మరియు కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఈమెయిల్ అడ్రస్: kadapa.dcourts.gov.in, dlsakdp@gmail.com.

# ధర్మ రక్షా నిధి కి విరాళం

### జనసేన పార్టీ నాయకులు
### యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట.ఫిబ్రవరి.12 (తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు సోమవారం రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.విశ్వహిందూ పరిషత్ ధర్మ రక్షా నిధి కి విరాళం ఇచ్చిన యల్లటూరు శ్రీనివాస రాజు.ఈకార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాకర్ల రాముడు, జిల్లా అధ్యక్షులు పోకల ప్రభాకర్, సెక్రటరీ శ్రీనివాసుల నాయుడు, కార్యదర్శి రెడ్డయ్య రాజు, నియోజకవర్గ అధ్యక్షులు సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

13.02_Thur-Tharanam 1-8.qxd 2/12/2024 6:48 PM Page 7



# కలెక్టర్,ఎస్పీ లను కలిసిన సమాజవాదీ పార్టీ నేతలు



సిద్ధవటం ఫిబ్రవరి 12(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సమాజ్ వాదీ పార్టీ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు భవనాసి వెంకట సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సోమవారం అన్ని నియోజకవర్గ ఇన్చార్జిలు, కార్యకర్తలు కడప జిల్లా కలెక్టర్ను ఎస్పీని కలవడం జరిగిందని భవనాశి సుబ్బరాయుడు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు ,అన్ని మండలంలోని పోలీస్ స్టేషన్ కు సమజ్ వాదీ పార్టీ కడప జిల్లా నియోజకవర్గ ఇంచార్జీలను పరిచయం చేయమని ఎస్పీని కోరడం జరిగిందని అన్నారు అలాగే కలెక్టర్ సమాజ్ వాదీ పార్టీ ఇన్చార్జిలు అందరూ రెవెన్యూ డివిజన్ లో పరిచయం చేయమని కోరడం జరిగింది.ఉమ్మడి కడప జిల్లా మొత్తం ఓటర్ల జాబితా అడగటం జరిగింది. కార్యక్రమంలో సమాజ్ వాదీ పార్టీ నాయకులు ,కార్యదర్శులు పాల్గొన్నారు

# అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యతగా ప్రజల సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

అన్నమయ్య ఫిబ్రవరి 12( తరణంబ్యూరో) జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రజల సమస్యలు మరలా రీఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు... ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత కీలకం. రీఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాలి. పెండింగ్ ఉన్న ఆర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం మరియు అధికారులపై ప్రజలలో నమ్మకం పెరగాలంటే జగనన్నకు చెపుదాం అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించాలి. డివిజన్ స్థాయిలో, మండలాలలో కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పటిష్టంగా ప్రాధాన్యతతో నిర్వహించాలని డివిజన్ మరియు మండల అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి వారు అర్జీలను స్వీకరించారు.స్పందన ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని...రామాపురం మండలం సూర్యనారాయణపురం గ్రామానికి చెందిన జి. లక్ష్మీదేవి... గ్రామం లోని 702/2 సర్వే నంబర్లు తమకు పొలం ఉందని... కానీ ఆన్లైన్లో సర్వే నెంబరు 707/2 గా పొరపాటుగా నమోదు అయిందని... దానిని సరి చేయాలని జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు.పీలేరు మండలం వేపులబైలు గ్రామం కె. శకుంతలమ్మ...



జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంలో భాగంగా తనకు మంజూరైన ఇంటికి 2022 ఫిబ్రవరి, జూలై మాసాలలో రూ.10వేలు చెల్లించాను. కానీ రుణ విముక్తికి ఇప్పటివరకు నాకు ఓటీపీ జనరేట్ కాలేదు. విచారణ చేసి నా సమస్యను పరిష్కరించడంతోపాటు ఇంటి పట్టా ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు.వీరబల్లి మండలం వంగిమళ్ళ గ్రామం కస్పాలో పి.బాబాజాన్.... గ్రామంలో తమకు 48 సెంట్లు భూమి ఉంది. గతంలో నుండి ఈ భూమికి నడకదారి ఉన్నది. కానీ కొంతమంది దానిని మూసివేసి మా భూమిలోనుండి పోవుచున్నారు. విచారణ చేసి నడకదారి ఏర్పాటు చేయవలసిందిగా విన్నవిస్తూ జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు అర్జీ దారులు తదితరులు పాల్గొన్నారు

# అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యతగా ప్రజల సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి ఫిబ్రవరి 12 తరణం ప్రతినిధి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రజల సమస్యలు మరలా రీఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు... ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత కీలకం. రీఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాలి. పెండింగ్ ఉన్న ఆర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం మరియు అధికారులపై ప్రజలలో నమ్మకం పెరగాలంటే జగనన్నకు చెపుదాం అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించాలి. డివిజన్ స్థాయిలో, మండలాలలో కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పటిష్టంగా ప్రాధాన్యతతో నిర్వహించాలని డివిజన్ మరియు మండల అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి వారు అర్జీలను స్వీకరించారు.స్పందన ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని...రామాపురం మండలం సూర్యనారాయణపురం గ్రామానికి చెందిన జి. లక్ష్మీదేవి... గ్రామం లోని 702/2 సర్వే నంబర్లు తమకు పొలం ఉందని... కానీ ఆన్లైన్లో సర్వే నెంబరు 707/2 గా పొరపాటుగా నమోదు అయిందని... దానిని సరి చేయాలని జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు.పీలేరు మండలం వేపులబైలు గ్రామం కె. శకుంతలమ్మ... జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంలో భాగంగా తనకు మంజూరైన ఇంటికి 2022 ఫిబ్రవరి మరియు జూలై మాసాలలో రూ.10వేలు చెల్లించాను. కానీ రుణ విముక్తికి ఇప్పటివరకు నాకు ఓటీపీ జనరేట్ కాలేదు. విచారణ చేసి నా సమస్యను పరిష్కరించడంతోపాటు ఇంటి పట్టా ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు.వీరబల్లి మండలం వంగిమళ్ళ గ్రామం కస్పాలో పి.బాబాజాన్.... గ్రామంలో తమకు 48 సెంట్లు భూమి ఉంది. గతంలో నుండి ఈ భూమికి నడకదారి ఉన్నది. కానీ కొంతమంది దానిని మూసివేసి మా భూమిలోనుండి పోవుచున్నారు. విచారణ చేసి నడకదారి ఏర్పాటు చేయవలసిందిగా విన్నవిస్తూ జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు.ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్స్ లో అక్రమాలకు పాల్పడిన కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాలల పై విచారణ జరపాలి. పిడియస్ యు

రాయచోటి ఫిబ్రవరి 12 తరణం ప్రతినిధి అన్నమయ్య జిల్లాలో మదనపల్లె,పీలేరు,రాజంపేట రైల్వే కోడూరు రాయచోటి ప్రాంతాల్లో ఉన్న కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్యాలు ఇంటర్ ప్రాక్టికల్స్ పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని స్వయానా జిల్లా ఇంటర్ విద్యాధికారి కృష్ణయ్య, డిప్యూటేషన్ పైన కొనసాగుతున్న సుబ్బరాయుడు డిఈసి సభ్యులతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడ్డారని వారి పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం పిడియస్ యు ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ... ఇంటర్ ప్రాక్టికల్స్ పేరుతో ఒక్కో విద్యార్థి నుండి 1500 రూపాయల నుండి 2500 రూపాయల వరకు ఎటువంటి రశీదులు ఇవ్వకుండా విద్యార్థులు వారి తల్లిదండ్రుల దగ్గర నుండి అక్రమ వసూళ్లకు మార్కులు అధికంగా వేస్తామని చెప్పి కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు అక్రమాలుకు పాల్పడ్డారని,అదే విధంగా జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో డిప్యూటేషన్ పైన కొనసాగుతున్న సుబ్బరాయుడు అనేక సంవత్సరాల నుండి డిప్యూటేషన్ వుంటూ ప్రస్తుతం ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో డీఈసీ బృందం తనకు జిల్లా ఇంటర్ విద్యాధికారి కృష్ణయ్యకు తన చెప్పిన మాటే వింటారని చెప్పి వేలాది రూపాయలు యాజమాన్యాల నుండి అక్రమంగా వసుళ్లకు పాల్పడ్డారని ఒప్పందం ప్రకారం అనుకూలంగా మార్కులు వేస్తున్నారని,ఈ విషయం తెలిసిన జిల్లా ఇంటర్ అధికారి డిఐఈఓ కృష్ణయ్య క్లర్క్ సుబ్బరాయుడుకే వత్తాసు పలుకుతున్నారు ఇలా చేయడం వల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు అన్యాయం జరుగుతుందిని కావున దయవుంచి విచారణ జరిపించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

### - వైజ్ఞానిక ప్రదర్శనలతో వెలుగులోకి సృజనాత్మక శక్తి. ఉప విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం.



రాయచోటి ఫిబ్రవరి 12 తరణం ప్రతినిధి విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని, వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత శక్తి వెలుగులోకి వస్తుందని ఉప విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. సోమవారం ఉదయం అన్నమయ్య జిల్లా రాయచోటి డైట్ విద్యా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఇన్స్పైర్ మానక్ ప్రాజెక్టుల ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో ఈ సైన్స్ పండగ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్ననాటి నుండే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతకు సాన పెట్టే విధంగా ఉండాలన్నారు. వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్ తోనే అది సాధ్యమవుతుందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా విద్యార్థులు పరిశీలించటం అలవాటు



చేసుకోవాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని, భావి శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చన్నారు. అనంతరం డైట్ ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ గురువుల పైనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని, చిన్ననాటి నుండే విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్నారు.విద్య అంటే కేవలం మార్కుల సాధనే కాదని, జ్ఞానం, నూతన పరిశోధనల పట్ల జిజ్ఞాస పెంచుకోవటమన్నారు. ఏ పి జె అబ్దుల్ కలాం, సర్ సి వి రామన్, కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ తదితర మహోన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు స్వేచ్ఛగా ఆలోచించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మార్గదర్శనం చేయాలని సూచించారు. అనంతరం సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా జిల్లా నుండి 245 ప్రాజెక్టులు ప్రదర్శనకు వచ్చాయన్నారు. వీటిని పరిశీలించడానికి ఢిల్లీలోని నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ నుండి ప్రతినిధులు స్వరాజ్, ఫరీదా, శుభ్రత్ కుమార్ బారిక్ రావడం జరిగిందన్నారు. వారు వీటిలో ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పంపనున్నట్లు చెప్పారు.సమావేశం అనంతరం విద్యార్థుల ప్రాజెక్టులను డిప్యూటీ డీఈవో,ఇతర విద్యాశాఖాధికారులు పరిశీలించారు. ప్రాజెక్టుల విశేషాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహా రెడ్డి, డిసిఇబి సెక్రటరీ నాగ మునిరెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, ఏఎంఓ రామకృష్ణ, ఎంఈఓ బాలాజీ నాయక్, జిసిడిఓ రాధ, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా అసిస్టెంట్ సైన్స్ ఆఫీసర్ రామచంద్ర, అప్కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవీంద్రారెడ్డి, అప్కాస్ట్ అకాడమిక్ కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం

### అందజేసిన ఏఐటీయూసీ నాయకులు

రాయచోటి ఫిబ్రవరి12 తరణం ప్రతినిధి జిల్లాలో బజార్లో,షాపుల్లో,అంగళ్ళులో లోడింగ్ అన్ లోడింగ్ పనులు చేస్తున్న హమాలీ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారుఆ మేరకు హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని చాలా కాలంగా ఏఐటియుసి పోరాటం చేస్తుందని అందులో భాగంగానే ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరుగుతుందని ప్రభుత్వాల నుండి హామాలి కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా పోతుందని హామాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఉండడం ద్వారా 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి 6వేలు రూపాయలు పింఛను అదే విధంగా ప్రమాద బీమా సౌకర్యం కుటుంబంలో చదువుకునే పిల్లలకు, వివాహం జరిగే పిల్లలకు గర్భవతులు అయిన వారికి ప్రభుత్వం నుండి సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహకారం అందుతుందని అలాంటి సంక్షేమ బోర్డు ను భవన నిర్మాణ కార్మికులకు ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు జరిగిన తర్వాత



పార్లమెంటులో ప్రైవేటు బిల్లు పెట్టి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ను సాధించిన ఘనత ఏఐటియుసి దని అలాగే ఇప్పుడు కూడా హామాలి కార్మికులకు సంక్షేమ సాధనకై రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు రూపకల్పన చేస్తుందని అదేవిధంగా దేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల్లో కూడా ఇలాంటి సంక్షేమ చట్టం కావాలి అని పెద్ద ఎత్తున పోరాటాలకు ఏఐటియుసి పూనుకుంటుందనీ అందుకోసం హామాలి కార్మికులందరూ పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలి అని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు రఘునాథ్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగులప్ప, నారాయణ స్వామి,గంగాద్రి తదితరులు పాల్గొన్నారు

# డా.వి.ఎస్.కృష్ణ కళాశాలలో పుస్తక ఆవిష్కరణ

(విశాఖపట్నం.ఫిబ్రవరి12, తరణం ప్రతినిధి)డాక్టర్ వి.ఎస్.కృష్ణ కళాశాలలో వాణిజ్య విభాగంలో పనిచేస్తున్నటువంటిడాక్టర్ డి.మురళీధర్,బి.కాం మరియు యం.కాం చెందిన వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పది పుస్తకాలు స్వీయ రచనతో మరియు రెండు పుస్తకాలు డాక్టర్ జి.రాజు కుమార్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్,కామర్స్ సహకారంతో కలిపి రచన చేసి, విద్యార్థుల ఉపయోగార్థం ప్రచురించడమైనది.ఈ పుస్తకాలను డాక్టర్ ఐ. విజయబాబు ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ పి.జయ, వైస్ ప్రిన్సిపాల్,డాక్టర్ కె.రవిబాబు ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్,డాక్టర్ డి.శ్రావణ్ కుమార్ అకాడమిక్ కోఆర్డినేటర్,డాక్టర్ పి .ఉమామహేశ్వరరావు, డాక్టర్ జి.అరుణ్ కుమార్,డి రమేష్,డాక్టర్ ఎమ్.శ్రీనివాస్ డాక్టర్ విజయ ప్రతాప్,డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ మొదలగు అధ్యాపకులు పాల్గొన్నారు.



13.02_Thur-Tharanam 1-8.qxd 2/12/2024 6:48 PM Page 8



# ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం అందాలి

### -జిల్లా కలెక్టర్ వి విజయ్ రామరాజు





కడప, ఫిబ్రవరి 12 (తరణం బ్యూరో): స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా అందే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వి విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు..ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి విజయ్ రామరాజు తోపాటు జేసీ జి.గణేష్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ... ఫిర్యాదులకు అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారులకు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు నాణ్యమైన పరిష్కారాలను అందించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.స్పందన ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్నికడప నగరంలో నివాసం ఉంటున్న బి. దానమ్మ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, శివానందపురంలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఉందని అందుకు సంబంధించి ఇల్లు నిర్మించుకోవడానికి హౌసింగ్ లోన్ ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వారికి స్పందనలో అర్జీ సమర్పించి యున్నారు.అకంకాయ పల్లి వల్లూరు మండలానికి చెందిన వరికుంట వెంకట సుబ్బయ్య అనే వ్యక్తి తన గ్రామంలో 8/45%ఖ% డోర్ నెంబర్ లో ఇల్లు కలదని దీనికి పడమర భాగంలో ప్రభుత్వం పైప్ లైన్ వేయదలచిందని అందులో భాగంగా మా ఇంటి గోడ పైప్ లైన్ వేసే క్రమంలో పోతున్నదని ఇందుకు సంబంధించి విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని స్పందనలో అర్జీ సమర్పించి యున్నారుముద్దనూరు మండలం ఆర్జేపల్లి గ్రామానికి చెందిన చిన్న సుబ్బన్న గారి నరసింహారెడ్డి అనే వ్యక్తి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, మా గ్రామంలో సర్వేనెంబర్ 173, 174లలో మాకు 3.89 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని అందుకు సంబంధించి ఆన్లైన్లో 211 ఖాతా నెంబర్ యందు నమోదు చేయాలని సోమవారం జరిగిన స్పందన లో అర్జీ సమర్పించి యున్నారు.ఎర్రగుంట్ల మండలానికి చెందిన మనబోటి బాల రాములు అనే వ్యక్తి కూలి పని చేసుకొని జీవనం సాగిస్తున్నానని, శాంతినగర్ లో ఇంటి స్థలం వుందని పి నాగార్జున రెడ్డి అనే వ్యక్తి మా స్థలాన్ని ఆక్రమించాడని,విచారణ జరిపి మాకు మా స్థలం ఇప్పించాలని సోమవారం జిల్లా కలెక్టర్ వారికి స్పందనలో అర్జీ సమర్పించనున్నారు.ఈ కార్యక్రమంలో సిపివో వెంకట రావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ. మహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ వీరన్న, జిల్లా వ్యవసాయ అధికారి జేడీ నాగేశ్వరరావు, హౌసింగ్, డ్వామా పీడిలు కృష్ణయ్య, యదుభూషన్ రెడ్డి, డిఎమ్ హెచ్ ఓ డా. నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభకు వైఎస్ఆర్ సిపి అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేయు కార్యక్రమం లో పాల్గొన్న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి ఫిబ్రవరి12 తరణం ప్రతినిధి ఈ నెల 27వ తేదీన జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు వైఎస్ఆర్ సిపి అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఈరోజు అసెంబ్లీ కార్యదర్శికి వైసీపీ అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డిలు తమ నామినేషన్ల పత్రాలను సమర్పించారు. సోమవారం అసెంబ్లీలో రాజ్యసభ ఎంపి అభ్యర్థులుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారైన సంయుక్త కార్యదర్శి యం.విజయరాజు వద్ద వారి నామినేషన్లను దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ అభ్యర్థుల వెంట రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాజ్యసభ ఎంపి విజయసాయి రెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సమర్పణ దివస్



రాజంపేట.ఫిబ్రవరి. 12 (తరణం ప్రతినిధి) రాజంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి సిద్ధాంతకర్త జన సంఘ్ జాతీయ అధ్యక్షులు పండిట్ దీన దయాలు ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ 'ఏకాత్మ మానవతావాద' సిద్ధాంతాన్ని , 'అంత్యోదయ' మంత్రాన్ని అందించి భారతీయ రాజకీయాలకు కొత్త కోణాన్ని ఇచ్చిన గొప్ప తత్వవేత్త, అజాతశత్రు పండిట్ దీనదయాళ్ ఉ పాధ్యాయ్ అని అన్నారు. వారి స్ఫూర్తితోనే నేడు భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టే పథకాలు దేశంలోని చిట్టచివరి వ్యక్తి వరకు అందే విధంగా అంథోదయ స్ఫూర్తితో బిజెపి పని చేస్తుందని, వారి వర్ధంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీ కోసం సమర్పణ దివస్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అన్ని శాఖలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వారి జీవితం ప్రతి కార్యకర్తకు ఆదర్శమని, వారి స్ఫూర్తితో అందరూ కలిసి పనిచేసే రాబోవు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో కూడా బిజెపి పార్టీ నీ అధికారంలోకి తీసుకురావడానికి పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ ,బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, రాజంపేట మండల ఉపాధ్యక్షులు రేణు ప్రసాద్ రాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, ఆర్టిఐ సెల్ జిల్లా కన్వీనర్ పి మహేష్ బాబు, బిజెపి నాయకులు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి రూ 100 కోట్ల నిధులు మంజూరు...

### జీఓ విడుదల చేసిన ముఖ్యమంత్రి జగన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి




రాయచోటి ఫిబ్రవరి 12 తరణం ప్రతినిధి జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటికి మహర్దశ కల్గిందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఇప్పటికే జిల్లా కేంద్రంలో రోడ్ల విస్తరణ, పార్కుల నిర్మాణం, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాల నిర్మాణాలతో అభివృద్ధి వైపుగా అడుగులు వేస్తున్న రాయచోటికి గుండెకాయ లాంటి జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం నిర్మాణానికి నిధులను మంజూరు చేస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో విడుదల చేయడం శుభదినం అన్నారు. రాయచోటి పట్టణ పరిధిలో కేటాయించిన 40 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణంకోసం ప్రభుత్వం రూ 100 కోట్ల నిధుల మంజూరుకు ఈ నెల 8న జీఓ విడుదల చేసిందన్నారు. ఇది జిల్లా ప్రజలకు శుభవార్త అని అన్నారు. జీఓ విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలును తెలుపుతున్నామన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ పనులు త్వరలో ప్రారంభ మవుతాయన్నారు.భవిష్యత్తులో యాభై ఏళ్లకు తగ్గట్లుగా భవన నిర్మాణాలు ఉండేలా ఆలోచనలు చేసి డిజైన్లు చేయించడం జరిగిందన్నారు. అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా 40 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్, అలాగే 25 ఎకరాలలో ఎస్ పి బంగ్లా, పోలీసు పరేడ్ గ్రౌండ్ నిర్మాణాలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు అవుతాయన్నారు. అలాగే 15 ఎకరాలలో జిల్లా కోర్టు భవనాలకు స్థల కేటాయింపు జరిగిందన్నారు. రూ.190 కోట్ల నిధులతో పిజి కేంద్రం నిర్మాణానికి త్వరలో జీఓ వచ్చే అవకాశాలున్నాయన్నారు. 5 ఎకరాలలో కలెక్టర్ బంగ్లా నిర్మాణపు పనులు అత్యంత ఆధునీకరణగా, వేగంగా జరుగుతున్నాయని, రాబోవు ఇండిపెండెన్స్ డే లోగా పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. రాబోవు ఇండిపెండెన్స్ డే కు సంబంధించిన వేడుకలను కలెక్టర్ గారి నివాసంలోనిర్వహించుకునేలా నిర్మాణపు పనులు వేగంగా జరుగుచున్నాయన్నారు. రూ 100 వంద కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణం పూర్తయితే రాయచోటి పట్టణంలో పెద్దమార్పు వస్తుందన్నారు. స్వామి వివేకానందుని మాటలను తలచుకుంటే.. నోటితో ఎన్నో మాటలను మాట్లాడేది కాదు.. అవాస్తవాలతో పెట్రేగిపోయేది కాదు.. చేయవలసిన కార్యక్రమాలను కర్తవ్యంతో చేసుకుంటూ వెళ్లాలన్న మాటలను జగన్ నాయకత్వంలో పుణికి పుచ్చుకున్నామన్నారు. జరుగుతున్న మంచిని చూసి, అభివృద్ధిని చూసి ఓర్వలేక బాధతో దుష్ప్రచారాలు, అవాస్తవాలతో చెలరేగుతున్నారన్నారు. అటువంటి వారి మాటలను ఏఒక్క శాతం కూడా తాను పరిగణనలోకి తీసుకోనన్నారు. ప్రతి రోజు బాధ్యతగా, మన ఊరికి ప్రజా ప్రతినిధిగా కర్తవ్య దీక్షతో పనిచేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాలు కాకుండా రెండు రోజులు రాయచోటిలో తాను లేను అంటే ఖచ్చితంగా పట్టణానికి గాని, నియోజక వర్గానికి గానీ ఒక మంచి కార్యక్రమం లేదా జి ఓ తేవడమే తన ప్రణాళికగా ఉంటుందన్నారు. ఇదే చిత్తశుద్ధితో ప్రజలు అవకాశం ఇచ్చేటంత వరకు ప్రజా సేవ చేస్తూనే వుంటానన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణాలకు వంద కోట్ల రూపాయల నిధుల మంజూరుకు జీఓ విడుదల చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు మరోసారి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఎంపీ మిథున్ రెడ్డి,సీఎం ప్రత్యేక కార్యదర్శి ధనంజయ రెడ్డి లకు ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## 41,వ వార్డు అభివృద్ధి లో వారి సేవలు ప్రశంసనీయం

### వైసిపి క్లస్టర్ ఇంచార్జ్ కోడిగుడ్ల శ్రీధర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



(విశాఖపట్నం.ఫిబ్రవరి12, తరణం ప్రతినిధి)ప్రజలకు సేవ చేయడంలో తమ నాయకుడు వైసిపి క్లస్టర్ ఇంచార్జ్, సీనియర్ నాయకులు కోడిగుడ్ల శ్రీధర్, కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ దంపతులు ప్రశంసనీయులనీ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కొనియాడారు. 41 వ వార్డు జ్ఞానాపురం వద్ద సోమవారం కోడిగుడ్ల శ్రీధర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాసుపల్లి హాజరై కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలన్న సంకల్పంతో జీవీఎంసీ కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించుకుని 41 వ వార్డు అభివృద్ధికి వారు చేసిన కృషి ఎనలేనిది అన్నారు. అంతేకాకుండా సొంత పేదలను నిధులతో ఆదుకోవడంలో సేవ తత్పరుడని కోడిగుడ్ల శ్రీధర్ ని అభినందించారు. వైసిపి క్లస్టర్ ఇన్చార్జి కోడిగుడ్ల శ్రీధర్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలకు తమ పేదల పెన్నిధి ఎమ్మెల్యే వాసుపల్లి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. తాను చేస్తున్న సేవలు కానీ, అభివృద్ధి కానీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నే ఆదర్శంగా తీసుకుంటున్నానని చెప్పారు. నిత్యం ప్రజా సేవలో ఉంటూ ఎమ్మెల్యే హోదాలో కూడా సామాన్య కార్యకర్తల ప్రజలతో మమేకమై ఇప్పుడు ఏదో ఒక సాయం అందిస్తూనే ఉండే తమ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా మంత్రిగా చూడాలన్నదే మా దక్షిణ నియోజకవర్గ నేతల ఆకాంక్షను కోడిగుడ్ల శ్రీధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీలకతీతంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రియతమ నాయకులకు, మా తోటి వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానికులు, వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా జరిగిన మిని వారాహి వాహనం పూజలు



రాజంపేట.ఫిబ్రవరి.12 (తరణం ప్రతినిధి)రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ ఆదివారం రాజంపేటలో మినీ వారాహి వాహనం పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవం సందర్భంగా అతికారి దినేష్ మన్నూరు యల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకం చేయించి రాజంపేట జనసేన పార్టీ ఆఫీసు నుంచి పట్టు బట్టలు,పూలు పండ్లను జనసేన వీర మహిళలు,జనసేన నాయకులు, జనసైనికుల సమూహంతో వెళ్లి అమ్మవారికి అందజేశారు.అమ్మ వారికి పూజలు నిర్వహించిన అనంతరం మినివారహికి పూజలు చేసి ప్రారంభించడం జరిగింది.ఈ ప్రారంభోత్సవం తరువాత మిని వారాహిపై ఎక్కి భారీ జనశ్రేణుల మధ్య అతికారి దినేష్ ఊరేగింపుగా యల్లమ్మ దేవలయం నుంచి రాజంపేట జనసేన పార్టీ ఆఫీసు బయలుదేరారు. మార్గ మధ్యంలో జనసేన పార్టీ మండలాల నాయకులు భారీ గజమాలను ఏర్పాటు చేసి క్రేన్ ద్వార అతికారి దినేష్ ని సత్కరించారు. అనంతరం జనసేన పార్టీ ఆఫీసు వద్ద సభను ఏర్పాటు చేశారు.ఈ సభలో సీనియర్ నాయకులు అతికారి వెంకటయ్య మాట్లాడుతూ రాజంపేట జనసేన అడ్డ ఇక్కడ జనసేన ను తెచ్చుకొని గెలిపించుకొని పవన్ కళ్యాణ్ కి గిఫ్ట్ గా ఇస్తాం అని చెప్పగానే సభ ప్రాగంణం అంత ఒక్కసారిగా చప్పట్లో మారిమోగి పోయింది.జనసేన పార్టీ రాజంపేట సమన్వయకర్త అతికారి దినేష్ మాట్లాడుతూ రాజంపేటలో ప్రతి ఒక్క మండలాన్ని మినీ వారాహి ద్వారా సందర్శిస్తానని అక్కడి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా రాబోవు రోజులు అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు. యువతకి ప్రాధాన్యత ఇస్తూ ఇక్కడ యువతకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ జెండాను రాజంపేటలో ప్రతి గ్రామానికి తీసుకొని వెళ్లి ప్రజల పక్షాన పోరాడిన ప్రతి నాయకుడికి సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు.జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తన మాట్లాడుతూ రాయలసీమ ఆడబిడ్డలు చైతన్యంతో ముందుకు వచ్చి భావితరాల భవిష్యత్తును కాపాడుకునే దిశగా అడుగులు వేయాలని కోరారు.మహిళలని కించపరిచే విధంగా వ్యక్తిగత విమర్శలు చేస్తున్న ఈ అధికార వైసిపి పార్టీ అహంకారాన్ని తుంచే విధంగా గట్టి తీర్పుని ఇవ్వాలని కోరారు.రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా రాజంపేటలో జనసేన పార్టీ చాల బలపడి ఉ ందనీ,జగన్మోహన్ రెడ్డి కి గట్టి తిరుగుబాటు రాజంపేట నుంచి మొదలవుతుందని వ్యాఖ్యానించారు.రాజంపేట గడ్డపై జనసేన జెండా రెపరెపలాడుతోందనీ అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం భారీగా భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంకు సీనియర్ రాజకీయ నాయకులు అతికారి వెంకటయ్య,జనసేన రాష్ట్ర కార్యదర్శులు ముఖరం చాన్,తాతంశెట్టి నాగేంద్ర,జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన,రాయలసీమ పోగ్రం జోన్-1 కన్వీనర్ జోగినేని మణి, సిద్ధవటం సర్పంచ్ ఓబులయ్య, రాజంపేట నియోజకవర్గ నాయకులు కొట్టే శ్రీహరి,గుగ్గిళ్ళ నాగర్జన,పోలిశెట్టి శ్రీనువాసులు,జిగిలి ఓబులేసు,ఉ పేంద్ర,వీరమహిళలు వరలక్ష్మి,కొట్టే మణెమ్మ జనసేన నాయకులు, వీరమహిళలు,జనసైనికులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.